# ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన

# తరచుగా అడిగే ప్రశ్నలు

**ప్ర 1. ఈ పథకం ఎలా పనిచేస్తుంది?**

జ. ఇది ఒక సంవత్సర కాలానికి వర్తించే వ్యక్తిగత ప్రమాదబీమా పథకం. ప్రతి సంవత్సరం పాలసీని పునరుద్ధరించుకోవచ్చు. ప్రమాదం వల్ల మృతిగాని, అంగవైకల్యంగాని సంభవిస్తే బీమా రక్షణ ఉంటుంది.

**ప్ర 2. ఈ పథకం వల్ల కలిగే ప్రయోజనాలేమిటి? ప్రీమియం ఎంత చెల్లించాలి?**

జ. ప్రయోజనాలు ఈ క్రింది విధంగా ఉంటాయి:

| ప్రయోజనాల పట్టిక | బీమా మొత్తం |
|---|---|
| ఎ) మృతి | రూ. 2.00 లక్షలు |
| బి) రెండు కళ్ళు గాని రెండు చేతులుగాని, రెండు పాదాలు గాని పూర్తిగా నష్టపోయినా ఒక కన్ను పూర్తిగా చూపుకోల్పోయి మరియు చేయి లేదా పాదం పనిచేయకపోయినా | రూ. 2.00 లక్షలు |
| సి) ఒక కన్ను లేదా ఒక చెయ్యి లేదా పాదం పూర్తిగా పని చేయకపోయినప్పుడు | రూ. 1.00 లక్ష |

ఒక సభ్యుడు ఏడాదికి చెల్లించవలసిన ప్రీమియం రూ. 12/-

**ప్ర3 ప్రీమియం ఎలా చెల్లించాలి?**

జ. ఖాతాదారుకున్న పొదుపు ఖాతానుంచి నమోదు చేయించుకునే సమయంలో ఇచ్చిన ఆటో డెబిట్ సౌకర్యం అనుమతితో ప్రీమియంను బ్యాంకు తీసుకుంటుంది. ప్రతి ఏటా పథకం అనుభవాల పునః సమీక్ష చేస్తూ పథకంలో చేపట్టే మార్పులు, చేర్పులకు లోబడి పథకం అమలయినంతకాలం ప్రతి ఏటా ప్రీమియం ఆటో డెబిట్‌కు ఒకేసారి సభ్యుడు అంగీకార పత్రం ఇవ్వవచ్చు.

**ప్ర4. ఈ పథకాన్ని ఎవరు అందిస్తున్నారు? ఎవరు నిర్వహిస్తారు?**

జ. ఈ పథకాన్ని ప్రభుత్వరంగ సాధారణ బీమా కంపెనీలు (పిఎస్‌జిఐసిలు) మరియు అవసరమైన అనుమతులను పొంది ఒకే విధమైన షరతులతో ఈ పథకాన్ని అందించే ఇతర సాధారణ బీమా కంపెనీలు భాగస్వామ్య బ్యాంకుతో కలిసి ఈ పథకాన్ని అమలు చేస్తాయి. ఈ పథకం వర్తింప చేసే బ్యాంకులు తమ ఖాతాదారుల కోసం ఈ పథకాన్ని అందించుటకు ఏ బీమా కంపెనీనైనా నియమించుకునే స్వేచ్ఛను కలిగి ఉంటాయి.

**ప్ర5. పథకానికి అర్హులు ఎవరు?**

జ. భాగస్వామ్య బ్యాంకులో పొదుపు ఖాతా ఉన్న 18 సం॥ - 70 సం॥ మధ్య వయస్కులైన వారు ఈ పథకంలో చేరుటకు అర్హులు. ఒకే బ్యాంకులో కాని, ఇతర బ్యాంకుల్లోకాని ఒక వ్యక్తికి ఎక్కువ పొదుపు ఖాతాలుంటే ఒకే ఖాతా ద్వారా మాత్రమే ఈ పథకంలో చేరవచ్చు.

**ప్ర6. నమోదు కాలవ్యవధి ఏమిటి? ఎలా నమోదవ్వాలి?**

జ. ప్రారంభంలో 2015 జూన్ 1 వ తేదీ నుంచి 2016 మే 31వ తేదీ వరకు బీమా రక్షణ ఉంటుంది. పథకంలో చేరే వారు ప్రీమియం చెల్లించుటకు ఆటో డెబిట్‌కు అంగీకారం తెలిపి 2015, మే 31వ తేదీలోపు నమోదు కావచ్చు. ఈ తేదీని 2015, ఆగష్టు 31వ తేదీ వరకు పొడిగించవచ్చు. ఈ తేదీ తర్వాత జరిగే నమోదుకు వార్షిక ప్రీమియం మొత్తాన్ని చెల్లించి, మిగిలిన కాలానికి మాత్రమే వర్తించే బీమా రక్షణకు షరతులకు లోబడి నమోదుకావచ్చు.

**ప్ర7. ఈ పథకంలో తొలి ఏడాదిలో చేరని అర్హులైన వ్యక్తులు తర్వాత సంవత్సరాలలో చేరవచ్చా?**

జ. చేరవచ్చు. ఆటోడెబిట్ ద్వారా ప్రీమియం చెల్లించాలి. క్రొత్తగా అర్హులైన వారుకూడా రాబోయే సంవత్సరాల్లో చేరవచ్చు.

**ప్ర8. పథకం నుంచి వైదొలగిన వ్యక్తులు మళ్ళీ చేరవచ్చా?**

జ. పథకం నుంచి వైదొలగిన వ్యక్తులు, రాబోయే సంవత్సరాలలో వార్షిక ప్రీమియం చెల్లించి, షరతులకు లోబడి పథకంలో చేరవచ్చు.

**ప్ర9. ఈ పథకానికి మాస్టర్ పాలసీ హెూల్డర్ ఎవరు?**

జ. భాగస్వామ్య బ్యాంకులే మాస్టర్ పాలసీ హెూల్డర్లు. భాగస్వామ్య బ్యాంకుతో సంప్రదించి పిఎస్‌జిఐసిలు / ఎంపిక చేసుకున్న బీమా కంపెనీలు వినియోగదారుడికి సౌకర్యంగా, సరళంగా ఉండే విధంగా పథక నిర్వహణ మరియు క్లెయిం పరిష్కార ప్రక్రియలను రూపొందిస్తాయి.

**ప్ర10. ప్రమాద బీమా హామీ ఎప్పుడు ఆగిపోతుంది?**

జ. క్రింద తెలిపిన సందర్భాలలో ప్రమాద బీమా వర్తింపు ఆగిపోవడం లేదా పరిమితం కావడం జరుగుతుంది.

1. 70 సం॥ వయస్సు వచ్చినప్పుడు (పుట్టినరోజు దగ్గర వయస్సు).
2. బీమా అమలు చేయడానికి లేకుండా బ్యాంకు ఖాతా మూసివేసినప్పుడుగాని, ప్రీమియం చెల్లింపుకు తగినంత మొత్తాన్ని బ్యాంకు ఖాతాలో ఉంచనపుడుగాని.
3. సభ్యుడు ఒకటికన్న ఎక్కువ బ్యాంకు ఖాతాల ద్వారా బీమా వర్తింపు పొందుతున్నా, వాటికి ప్రీమియం బీమా సంస్థకు పొరపాటున వసూలైనా బీమా వర్తింపు ఒక ఖాతాకే పరిమితమవుతుంది. అదనంగా కట్టిన ప్రీమియం తిరిగి చెల్లించరు.

**ప్ర11. బీమా కంపెనీ మరియు బ్యాంకు నిర్వహించే పాత్రలేమిటి?**

జ.

1. బ్యాంకు / బ్యాంకులతో కలిసి భాగస్వామ్యంతో ఇటువంటి పథకాన్ని అందించడానికి అంగీకరించే పిఎస్‌జిఐసిలు, ఇతర సాధారణ బీమా కంపెనీలు ఈ పథకాన్ని నిర్వహిస్తాయి.
2. ఒకే వాయిదాలో ఖాతాదారులనుంచి గడువు తేదీలోపలగాని, గడువుతేదీనగాని ఖాతాదారు ఎంచుకున్న విధంగా 'ఆటో-డెబిట్' విధానంలో చెల్లించాల్సిన వార్షిక ప్రీమియంను వసూలు చేసి బీమా కంపెనీకి బదిలీ చేయాల్సిన బాధ్యత భాగస్వామ్య బ్యాంకుదే.
3. నిర్దేశిత విధానంలో నమోదు పత్రం / ఆటో డెబిట్ అనుమతి పత్రం / అంగీకార మరియు ప్రకటన పత్రాన్ని పొందాల్సిన బాధ్యత భాగస్వామ్య బ్యాంకుదే. క్లెయిం పరిష్కరించే సమయంలో పిఎస్‌జిఐసి / బీమా కంపెనీలు ఈ పత్రాలు అడగవచ్చు. ఈ పత్రాలను ఏ సమయంలోనైనా సమర్పించమని కోరే హక్కు పిఎస్‌జిఐసిలకు / బీమా కంపెనీకి ఉంటుంది.

**ప్ర12. ప్రీమియం ఎలా వినియోగిస్తారు?**

జ. ఎ. పిఎస్‌జిఐసి / ఇతర బీమా కంపెనీలకు చెల్లించే ప్రీమియం : ఏడాదికి ఒక సభ్యుడికి రూ. 10/-

బి. బిసి / మైక్రో /కార్పోరేట్ / ఏజెంటుకు ఖర్చుల నిమిత్తం చెల్లించే మొత్తం ఒక సభ్యుడికి ఏడాదికి రూ. 1/-

సి.భాగస్వామ్య బ్యాంకుకు నిర్వహణ ఖర్చుల నిమిత్తం చెల్లించే మొత్తం : ఒక సభ్యుడికి ఏడాదికి రూ.1/-

**ప్ర13. వినియోగదారుడికి ఉన్న ఏదైనా ఇతర పథకాల బీమా రక్షణకు అదనంగా ఈ పథకం కింద బీమా వర్తిస్తుందా?**

జ. అవును.

**ప్ర14. ప్రకృతి వైపరీత్యాల వల్ల అంటే భూకంపము, వరదలు, ప్రకృతి వల్ల కలిగే ఇతర ఇబ్బందుల వల్ల కలిగే మరణం/వికలాంగత్వాలకు పిఎంఎస్‌బివై వర్తిస్తుందా? ఆత్మహత్యకు/హత్యకు వర్తిస్తుందా ?**

జ. ప్రమాదాల వంటివి, ప్రకృతి వైపరీత్యాల వల్ల మరణం/వికలాంగత్వం (పిఎంఎస్‌బివై పథకములో నిర్వచించిన విధంగా) కలిగితే పిఎంఎస్‌బివై వర్తిస్తుంది. ఆత్మహత్యకు ఈ పథకం వర్తించదు. హత్యకు వర్తిస్తుంది.

**ప్ర15. సంయుక్త ఖాతా ఉన్న వ్యక్తులందరు ఒకే ఖాతా ద్వారా ఈ పథకంలో చేరవచ్చా ?**

జ. సంయుక్త ఖాతా ఉంటే ఖాతాలో ఉన్న వారందరూ అర్హత ప్రమాణాలకు లోబడి, ప్రతి వ్యక్తి ఏడాదికి రూ.12/-లను ఆటో డెబిట్ ద్వారా ప్రీమియం చెల్లించి ఈ పథకంలో చేరవచ్చు.

**ప్ర16. పిఎంఎస్‌బివైలో చేరడానికి ఏ బ్యాంకు ఖాతాలకు అర్హత ఉంది?**

జ. సంస్థాగత ఖాతాదార్లు తప్ప మిగిలిన బ్యాంకు ఖాతాదార్లు అందరూ పిఎంఎస్‌బివైలో చేరడానికి అర్హులు.

**ప్ర17. విదేశాలలో నివసించే భారతీయులకు(ఎన్‌ఆర్ఐ) పిఎంఎస్‌బివై వర్తిస్తుందా?**

జ. ఈ పథకం నియమనిబంధనలకు లోబడి, భారతదేశంలో ఉన్న ఏ బ్యాంకు శాఖలోనైనా అర్హత కలిగిన ఖాతా ఉన్న ఎన్‌ఆర్ఐలు పిఎంఎస్‌బివైలో చేరవచ్చు. అయితే క్లెయిం చెల్లించే పరిస్థితి వస్తే, క్లెయిం ప్రయోజనాన్ని లబ్ధిదారు/నామనిర్దిష్ట వ్యక్తికి భారత కరెన్సీలో మాత్రమే క్లెయిం ప్రయోజనాన్ని చెల్లించడం జరుగుతుంది.

**ప్ర18. మరణం గాని, వికలాంగత్వం గాని ప్రమాదం వలన సంభవిస్తే ఆసుపత్రి ఖర్చులను చెల్లించే వీలుందా?**

జ. లేదు

**ప్ర19. పథకం కింద నమోదు అయిన బ్యాంకు ఖాతా ఉన్న వ్యక్తి మృతి చెందితే బీమా ప్రయోజనాన్ని ఎవరు క్లెయిం చేయవచ్చు?**

జ ఈ పథకంలో నమోదైన బ్యాంకు ఖాతాదారు మరణిస్తే, నమోదు పత్రంలో ఉన్న నామనిర్దిష్ట వ్యక్తి /నియమితవ్యక్తి లేదా ఖాతాదారు ఎవరినీ నిర్దేశించనట్లయితే చట్టబద్ధ వారసుడు/లు క్లెయిం కోరవచ్చు.

**ప్ర20. క్లెయిం మొత్తాన్ని ఏ పద్ధతిలో చెల్లిస్తారు?**

జ. వికలాంగ క్లెయింను బీమా చేసిన వ్యక్తి బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. మరణ క్లెయింలు నామనిర్దిష్టవ్యక్తి /చట్టబద్ధ వారసుడు/లు యొక్క బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు.

**ప్ర21. బ్యాంకు ఖాతాదారు ఆత్మహత్య చేసుకుంటే ఆ కుటుంబానికి బీమా ప్రయోజనం లభిస్తుందా?**

జ. లేదు.

**ప్ర22. ఈ పాలసీలో ప్రయోజనాలు పొందడానికి ప్రమాదాలను పోలీసులకు ఫిర్యాదు చేసి, ఎఫ్ఐఆర్ తీసుకోవాలా?**

జ. రోడ్డు, రైలు, వాహన ప్రమాదాలు, నీటిలో మునిగిపోవడం, హింసాత్మకంగా చనిపోవడం జరిగితే, ప్రమాదాన్ని పోలీసులకు రిపోర్టు చేయ్యాలి. పాము కాటు, చెట్టుమీద నుంచి పడిపోవడం వంటి వాటికి తక్షణ ఆసుపత్రి రికార్డు రుజువుగా వుండాలి.

**ప్ర23. బీమా చేసిన వ్యక్తి కనిపించకుండా పోయి, మరణం నిర్ధారణ కాని పక్షంలో చట్టబద్ధమైన వారసులకు బీమా లబ్ధి చేకూరుతుందా?**

జ. మరణం నిర్ధారింపబడిన తర్వాతే బీమా ప్రయోజనం చెల్లిస్తారు లేదా చట్టప్రకారం నిర్దేశించిన ఏడు సంవత్సరములు పూర్తయిన తర్వాత చెల్లిస్తారు.

**ప్ర24. ఒక కన్ను గాని, చేయిగాని, పాదంగాని నష్టపోకుండా పాక్షిక వికలాంగత్వం కలిగిన వ్యక్తికి ఏ ప్రయోజనం చెల్లిస్తారు?**

**జ.** ఏ ప్రయోజనం చెల్లించరు.

**ప్ర25. ఒకటికంటే ఎక్కువ బీమా చెల్లించిన బ్యాంకులన్నిటిలోను క్లెయిం పొందే వీలు బీమా చేసిన వ్యక్తికి ఉందా?**

జ. బీమా చేసిన వ్యక్తిగాని, నామినీగాని ఒక బ్యాంకు బ్రాంచి నుంచి మాత్రమే క్లెయిం పొందగలరు.

**ప్ర26. పిఎంఎస్‌బివై పాలసీలను విదేశీ బీమా కంపెనీలతో కలిసి అందిస్తున్నారా?**

జ. భారతదేశంలో విదేశీ బీమా కంపెనీలు ప్రత్యక్షంగా పని చేయడం లేదు. బీమా చట్టం మరియు ఐఆర్‌డిఏఐ నిబంధనల ప్రకారం కొన్ని విదేశీ కంపెనీలు భారతీయ కంపెనీలతో కలిసి సంయుక్తంగా పనిచేస్తున్నాయి. ఇటువంటి చోట విదేశీ బీమాదార్ల పెట్టుబడి 49% కన్నా మించదు.

**ప్ర27. బాగా ప్రచారం చేస్తూ ప్రోత్సహిస్తున్న పిఎంఎస్‌బివై పథకాన్ని పెద్ద సంఖ్యలో అమలు చేస్తూ, భారతీయ కంపెనీలతో కలిసి సంయుక్తంగా పనిచేస్తున్న విదేశీ కంపెనీలకు వారి ద్వారా ఈ బీమా అమలు చేస్తున్న సాధారణ బీమాకంపెనీలకు బాగా లాభం చేకూరుతుందా?**

జ. బీమా చట్టంలో చెప్పిన భారతీయ బీమా కంపెనీలు మాత్రమే భారతదేశంలో పని చేస్తాయి. ఆ విధంగా అనుమతించిన బీమా కంపెనీలు 49% మించకుండా వాటా కలిగి భారతీయ కంపెనీలతో సంయుక్తంగా పని చేస్తున్న విదేశీ కంపెనీలు,

నిబంధనల ప్రకారము భారతదేశము నందు మాత్రమే వారి నిధులను పెట్టుబడి పెట్టవలెను. విదేశాలలో పెట్టుబడి పెట్టరాదు. పిఎంఎస్‌బివైలో రిస్కు అంశాలను లెక్కించి, ప్రస్తుత మరణ రేట్లను, ప్రతికూల అంశాలను పరిగణించి ప్రీమియంను నిర్ణయించారు. అందువల్ల ఈ పథకం ద్వారా పెద్దగా లాభాలు జమ అయ్యే అవకాశం లేదు. వాస్తవానికి ప్రీమియం ఇంకా పెంచాలనే డిమాండు కూడా ఉంది.

**ప్ర28. ప్రభుత్వరంగ సాధారణ బీమా సంస్థలు (పిఎస్‌జిఐసిలు) ప్రభుత్వం ప్రాదంభించిన పథకాన్ని అమలు చేయకలిగి ఉండి కూడా, విదేశీ సంస్థలతో కలిసి ఎందుకు పిఎంఎస్‌బివైని నిర్వహిస్తున్నారు?**

జ. భారతదేశంలో 21 సాధారణ బీమా కంపెనీలున్నాయి, వీటికి భారతదేశంలో బీమా వ్యాపారం చేయడానికి ఐఆర్‌డిఎఐ అనుమతినిచ్చింది. పోటీతత్వము పెంచడానికి, మెరుగైన ధరలో వినియోగదారులకు మంచి సేవలు అందించడానికి ఈ కంపెనీలకు అవకాశం కలిగించారు. పైగా ఇవన్నీ భారతీయ కంపెనీలే. ఒక వేళ వీటిలో విదేశీ భాగస్వామ్యము ఉన్నా వాటి భాగస్వామ్య పెట్టుబడి నిర్దేశించిన 49% మించి ఉండదు. అయితే ప్రస్తుతం పిఎస్‌జిఐసిలే ఈ పథకం అమలు చేస్తున్న ప్రధాన సంస్థలు.

**ప్ర29. ఒక వేళ క్లెయింలు చెల్లించని పక్షంలో విదేశీ బీమా కంపెనీలపై భారతదేశంలో చట్టపరంగా చర్య తీసుకోవచ్చా?**

జ. భారతదేశంలో నేరుగా పనిచేసే విదేశీ బీమా కంపెనీలు లేవు. నిబంధనల ప్రకారం 49% పరిమితికి లోబడి పెట్టుబడి ఉన్న విదేశీ కంపెనీలతో భారతీయ కంపెనీలు సంయుక్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. అందువల్ల ఇవి భారతీయ కంపెనీలే. ఇవన్నీ భారతదేశ చట్టాలకు లోబడి పనిచేస్తాయి. ఎలాంటి ఆంక్షలు లేకుండా వీటిపై చట్ట ప్రకారం చర్య తీసుకోవచ్చు.

**ప్ర30. భవిష్యత్తులో ప్రీమియం ధర పెరగవచ్చు లేదా కంపెనీలు పథకాన్ని ఉపసంహరించుకొనవచ్చు.**

జ. బీమా కూడా ఇతర వ్యాపారాల వంటిదే. భవిష్యత్తులో ప్రీమియం రేటు పెరిగే అవకాశం ఉన్నా, భారతదేశంలో ఉన్న 21 సాధారణ బీమా సంస్థల మధ్య ఉన్న పోటీ మూలంగా ప్రీమియం రేటు స్థిరంగానే ఉండే అవకాశము ఉంది. ధర (ప్రీమియం), లాభదాయకత వంటి అంశాలను ముందుగానే పరిగణనలోనికి తీసుకుని పిఎంఎస్‌బివై రూపకల్పన చేయటం మూలంగా, ఈ పథకము ఉపసంహరించుకునే అవకాశము చాలా తక్కువ. ఒక వేళ ఒక కంపెనీ ఉపసంహరించుకున్నా, వేరే కంపెనీలతో కలిసి పథకాన్ని కొనసాగించే అవకాశం బ్యాంకులకు ఉంటుంది.